# కోరిక

## వి. లలిత

**ఎంతదూరం తిరిగినా....ఎన్నిచోట్లు చూసినా అప్పుడప్పుడు నాలో ఈ కోరిక తలెత్తటం....దాన్ని తీర్చుకునే అవకాశంలేకపోవటంతో నా ప్రయాణమంతా అసంతృప్తిగానే జరిగిందని చెప్పొచ్చు. తిరుగు ప్రయాణంలో అమ్మాయి దగ్గరగూడ పోదామని ముందే నిర్ణయించుకున్నాను.**

కనుపించినంతవరకూ ట్రైన్ లోనుండి చూస్తూ చేయి ఊపి నెమ్మదిగా స్టేషన్ కనుమరుగయ్యేసరికి లోపలికి తిరిగాను. సీట్లో కూర్చోబోయేసరికి, గులాబీదండ సీటంతా పరచుకుని ఉండటంతో వంగి తీసి మృదువుగా రెండు చేతులతో పట్టుకుని ఓ క్షణం అలౌకికానందాన్ని అనుభవించాను. కాదామరి! కలెక్టరు హోదాలో ఎవ్వరికీ ఏవిధమైన బాధ కలిగించకుండా, ప్రభుత్వానికియుతమైన సెవ శక్తికొద్దీ చేసి, ఇంకో రెండు నెలల్లో ఆ గురుతర బాధ్యత తలనుండి రిటైర్ కాబోతూ, భార్యతో కలిసి లీవ్ ట్రావెల్ కన్సెషన్ ఏవైల్ చేసుకోవటానికి బయల్దేరాను. పేరుకి మాత్రమేగానీ, ఇదసలు పిల్లలందర్నీ ఓసారి చూడాలనే కోరికతో బయల్దేరిన యాత్ర. ఈ గులాబీదండ, నామీద ప్రేమకొద్దీ, అభిమానంకొద్దీ నాకు వీడ్కోలు ఇవ్వడానికి వచ్చిన ప్రియ మిత్రులు వేసినది. దీని విలువ ఎవరు కట్టగలరు....?

"ఏమిటండీ! ఆ దండ అలా చేతిలో పట్టుకొని ఆలోచనలో మునిగిపోయారు?" శారద పిలుపుతో ఈ లోకానికి వచ్చి!

ఆహా....ఏంలేదు .... ఏదో.... గుర్తొచ్చి అంటూ చేతిలోని ఆ దండ అలానే పట్టుకువెళ్ళి శారద మెడలో వేసేసరికి, ఆ యాభై యేళ్ళ పడుచుపిల్లా పాతికేళ్ళదై సిగ్గుపడింది. ఆసిగ్గంతా ఆమె నెరిసిన వెంట్రుకల్లో తెల్లతెల్లగా మెరుస్తూ క్రొత్త అందాన్నిచ్చిందామెకు.

"ఏమిటండీ....రైల్లో ఈ సరసం....ఎవరైనా చూస్తారనైనా సిగ్గులేదు....ఇన్నేళ్ళొచ్చి ఏమిటీ పని....?" కోపంగా కసురుకుందామనుకున్నా, నామీది ప్రేమ ఆమె గొంతులో కోపాన్ని జొరనివ్వకపోవటం నాకు తెలుస్తూనే ఉంది.

"ఈ ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంటులో నీవూ నేనూ తప్ప ఎవ్వరూ లేరుగదా శారదా! ఎందుకంత కోపం....? ఎప్పుడో పెళ్ళిలో వేశాను నీ మెడలో దండ....మళ్ళీ అవకాశమేరాలేదు. కనీసం షష్ఠిపూర్తి రోజైనా మళ్ళీ వేయాలనుకుంటుంటే ఈ విధంగా అవకాశం వచ్చింది."

"పోదురూ బడాయి....మీ కొంటెతనమే వచ్చింది మగపిల్లలందరికి...." గర్వం తొణికిసలాడింది శారద గొంతులో తరువాత కొంతసేపు ఏదో సంభాషణలో గడిచిపోయింది. ఏదో స్టేషన్ వచ్చినట్లుంది, ట్రైన్ ఆగటంతో ఇద్దరం ఈ లోకంలోకొచ్చిపడ్డాము. తలుపు తెరిచి బయటికి తొంగిచూచాను. స్టేషన్‌పేరు ఎక్కడా కనుపించలేదుగానీ నాకళ్ళని కట్టేస్తూ కనుపించిందొక దృశ్యం. ఓ ఐదేళ్ళ పాప....

రబ్బరుబొమ్మలాగా, అందంగాఉంది. వాళ్ళ నాన్నగారిని చూపించి, అక్కడే ఓ అబ్బాయి బుట్టలో అమ్ముతున్న బఠాణీలు కొనిపెట్టమంటోంది. అతను వద్దని ఏదో చెబుతుంటే మారాము చేస్తోంది....వినటంలేదు. నాకు ఒక్క నిముషం ఆవేశం వచ్చేసింది. గబగబా వెళ్ళి ఆ పాపకు బఠాణీలు కొనిపెట్టాలనిపించింది. ఏదో చేయబోయేలోపలే శారద పిలిచింది.

"ఏం స్టేషనండీ....?"

శారద ప్రశ్నకు జవాబు చెప్పకుండానే.

"శారదా! మన మధూకి బఠాణీలంటే చాల ఇషం కదూ! ఇటుచూడు ఇక్కడ ఎంతో మంచి బఠాణీలు అమ్ముతున్నారే తీసుకోనా.." ఆత్రంగా అడిగాను.

"ఏమిటండీ మీరు మరీ అయోమయం. మధూకి బఠాణీలంటే ఇష్టమని మీకెవరు చెప్పారు....? వాడికవంటే పరమ రోత.... అయినా ఇంత పెద్ద సూటు వేసుకుని, టైకట్టుకుని. ఫస్ట్‌క్లాస్‌లో ప్రయాణంచేస్తూ బఠాణీలు కొంటే మీకు విలువేమైనా ఉంటుందా....ఆ బఠాణీలమ్మేవాడుకూడ మిమ్మల్ని పిచ్చివాడనుకొంటాడు...." శారద సన్నసన్నగా చివాట్లు వేస్తే మనసు చివుక్కుమంది. ఒక్కసారి వేసుకున్న బట్టలమీద....ప్రయాణంచేస్తున్న రైలుమీద...భగవంతుడు ప్రసాదించిన హోదామీదా అన్నింటిమీదా చిరాకేసింది ఎందుకో.... ఎందుకేమిటి....అసలు తనకీ బఠాణీలంటే చాల ఇష్టం. కానీ ఎప్పుడు తిందామన్నా ఏదో ఓ అడ్డంకి....మొహమాటం. ఉద్యోగరీత్యా ఎన్నోచోట్లకి క్యాంపుకి వెళుతున్నపుడు బఠాణీలు కన్పిస్తే...వాటిని కొనుక్కు...ఒక్కొక్క గింజా తినాలనే కోరికను బలవంతాన చంపుకున్నాడు....కారణం తనచుట్టూఉండే సబార్డినేట్స్ ఏమనుకుంటారోనని ఝడిసి. పోనీ ఈ రోజైనా ఎవ్వరూ లేరుగదా కొనుక్కుందామని నోటికొచ్చిన ఆబద్ధమాడితే శారద పల్లీలా తీసిపారేసింది...." అసలు నాకే

కొనుక్కోవాలని ఉంది" అందామనుకొని.... ఇన్నాళ్ళూ అలవాటైన ఈ కలెక్టరు దర్జా తన నోట ఆ మాటలు పలికించటానికి చిన్నతనం అని నిరాకరించింది. ఒక్కసారి ఉసూరుమని నిట్టూర్చాను. ఆలోచనలలో పడి ట్రైన్ కదలటం గానీ ఇంకో స్టేషన్ రావటంగానీ గుర్తు లేదు. జీవితంలో ఎప్పటికైనా ఇంత చిన్న కోరిక తీరుతుందా అనిపించింది. హాయిగా భార్యతో కబుర్లు చెప్పుకుంటూ ఒక్కొక్క గింజా భటాణీలు నములుతూ సరదాగా గడపాలనే నా కోరిక కొండెక్కి కూర్చుంది;

"ఊ....ఊ....లేవండి. ఏమిటింకా ఆలోచన....మన ఊరొచ్చింది....దిగండి" తుళ్ళిపడి లేచాను. సామాన్లన్నీ తీస్తున్నాను. ఈలోగా....

"నమస్తే తాతగారూ!"

"ఏమ్మా బావున్నావా? బాగా ప్రయాణం జరిగిందా నాన్నగారూ!" మధూ గొంతు, వాడి కొడుకు నా మనుమడూ రవిగొంతు వింటూనే మధు ప్రశ్నకు జవాబుగా తలూపుతూ.

"అరెరే....రవిబాబు వచ్చాడే...." ఎత్తుకు ముద్దుపెట్టుకుంటుంటే.

"ముందు క్రిందికి దిగండి నాన్నగారూ! తరువాత వాడ్ని ముద్దుచేద్దురుగాని" అన్నాడు మధు.


సాయంత్రం మనుమడితో షికారుకి బయల్దేరి బజార్లో నడుస్తూ "ఏంరా రవీ! నీకెక్కువగా ఏవంటే ఇష్టం?" అడిగాను.

"గాలిపటాలు తాతగారూ! అవైతే ఎంచక్కా గాలిలోకి పైపైకి పైపైకి పోతాయి. నాకు చాల ఇష్టం. మీకుకూడ ఇష్టమా?"


"అబ్బే.... అవికాదమ్మా.... తినేవి...."

"ఐతే ఐస్క్రీం అంటే ఇష్టం. అమ్మయితే ఎక్కువగా తింటే జబ్బుచేస్తుందని తిననియ్యదు .... ఇపుడు మీరు నాకు కొనిపెడతారా....?" అమాయకంగా అడిగే మనవడిని










**సర్టిఫికెట్**

"నాకు డెత్ సర్టిఫికెట్ కావాలి" అన్నాడు రామనాధం డాక్టర్ దీన దయాళ్‌తో.

"దానికి కారణం అంటూ ఏదో ఒకటి చూపాలిగా...." అన్నాడు. డా. దీన దయాళ్.

"ఎందుకులేదు. రాధతో నా ప్రేమ విఫలమైంది...." చెప్పాడు రామనాధం.

—ఎ. ఆర్. ప్రభావతి (విజయవాడ)




నిరుత్సాహపరచలేక, అసంతృప్తిగా వాడితో కదిలి ఐస్‌క్రీం పార్లర్‌వైపు నడిచాను." అవును మరి ఆఫీసరుగారి పిల్లలు ఐస్‌క్రీం తినక బఠాణీలు అడుగుతారా....?" నన్ను నేను ఓదార్చుకున్నాను.

ఆరోజు రాత్రి నా మనసులో ఆ కోరిక పెరిగి పెరిగి వటవృక్షమంతైంది. ఏమైనా సరే ఈసారి ప్రయాణంలో బఠాణీలు కొనుక్కుతినవలసిందేననితీర్మానించుకున్నాను. పోనీలే రాజు ఇంటికి వెళ్ళినప్పుడు చూసుకో వచ్చు అనుకున్నాను.

రిటైర్ అవబోయేముందు అందరు పిల్లల్నీ ఓమారుచూస్తే బావుండుననిపించి ఇలాబయలు దేరాంగానీ, ఈ ప్రయాణాలుచేసే ఓపిక ఉత్సాహం నాకుగానీ, శారదకుగానీ లేవు.

రాజునీ పిల్లల్నీ చూసినతరువాత మాకడుపు నిండిపోయింది. చల్లని సంసారానికి ప్రత్యేకమైన నిర్వచనం రాజు మాధురి అనిపిస్తుంది చూసినవారెవరికైనా. ఇంకపిల్లలుగూడ "తాతగారూ! బామ్మగారూ" అంటూ ఒక్కనిమిషం గూడ వదలకుండా వెంటవెంటే తిరుగుతూంటే మనసు ఆనందంతో తేలిపోయింది.

రాజుకూతురు కవిత బంగారుబొమ్మ కడుపునిండా కబుర్లే. దాన్నితీసుకుని పార్కుకి వెళ్ళినప్పుడు మళ్ళీమొదలైంది నాలోని కోరిక. అసలు రాజుదగ్గరికి వచ్చినతరువాత దాని సంగతే మర్చిపోయానని చెప్పొచ్చు. కానీ సడన్‌గా పార్కులోకి ఓ బఠాణీలమ్మే కుర్రాడు రావటంతో మళ్ళీమొదలైంది.



**మార్పు**

"మీకు చాలా మార్పులు చెయ్యాలి." అన్నాడు డాక్టర్ కైలాసం ఏపీపత సరళతో.

"ఇప్పటికి అయిదుగురు భర్తలను ముగ్గురు తమ్ముళ్ళను, పదిమంది వంట వాళ్ళను, పదిహేనుమంది నౌకర్లను, అయిదుగురు తండ్రులను, నలుగురు తల్లులను, మూడు కార్లను మార్చా.... ఇంకేం మార్పు చెయ్యాలి....?" అంది సరళ.

—ఎ. ఆర్. ప్రభావతి (విజయవాడ)

"కవితా! నీకు బఠాణీలంటే ఇష్టమే నామ్మా....కొనిపెట్టనా?" గోముగా అడిగాను.

"అబ్బ నాకస్సలు ఇష్టంలేదు తాతగారూ! అసహ్యం. ఎందుకంటే గట్టిగావుంటాయి.... పళ్ళు నొప్పులుపుడతాయి. నాకు వేరుశెనగ కాయలంటే ఇష్టం." ఉవ్వెత్తున లేచినకోరికల కెరటం తప్పున విరిగిపడింది. మనసులో నా మీద నాకోరికమీద అసహ్యం కలుగసాగింది. "తీర్చుకోవటానికి ధైర్యంలేని ఈ కోరిక ఎందుకుకలగాలి?"నామీదనాకే కోపంవచ్చింది.

"తాతగారూ! అసలు అమ్మేమో వేరు శెనగకాయలూ,బఠాణీలూఅడుక్కుతినేవాళ్ళూ, డబ్బులేనివాళ్ళూ కొనుక్కుతింటారు. మనం స్వీట్స్ అవీ తినాలని చెప్పింది. నీకు ఈ మాత్రంగూడ తెలియదా?" అన్నట్లు చెప్పింది. కవితమాటలు నెమరేసుకున్నాను. అవునుమరి కలెక్టరుగారికి మనుమరాలు, డాక్టరుగారికి, లెక్చరరుగారికీ ఏకైక పుత్రిక స్వీట్స్, ఫ్రూట్స్ తినక బఠాణీలూ, శెనగపప్పు తింటుందా? బాగా బుద్ధిచెప్పావమ్మా నాకు మనసులోనే లెంపలేసుకున్నాను. కవిత కావాలన్నవన్నీ కొనిచ్చి ఇంటికి తిరిగొచ్చాక మాధురి అంది.

"ఏమిటి మామయ్యగారూ! అడిగింది కదాని అన్నీ కొనిస్తే అది రేపు నామాటల వింటుందా? మాతాతగారి దగ్గరకు వెళ్ళిపోతా నంటుంది ఏమైనా అంటే"

"పోనీలేమ్మా! చిన్నపిల్ల. అదీగాక ఇపుడంటే కలెక్టరుతాతనడిగిందిగానీ, రేపు రిటైర్ అయినతరువాత ఆ పెన్షనర్ తాతకి తనేకదమ్మా కావలసినవన్నీ కొనివ్వవలసింది" మాధురి


## జలుబు వల్ల ఓ మంచి రోజును పాడవనివ్వకండి





### జలుబును పోగొట్టుకోవచ్చు

ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, తలభారం, గొంతు నొప్పి, గుండెలో కఫం చేరడం లాంటివన్నీ మీ మంచి రోజుల్ని పాడు చేస్తాయి. అయితే, ఈ లక్షణాలుగల జలుబునుంచి ఉపశమనానికి ఓ మార్గం ఉంది.

### జలుబు మందుతో వాటిని ఎదుర్కోండి

ఏ ఇతర జబ్బుకో చికిత్స చేసినట్లు జలుబుకి చికిత్సచేస్తే చాలదు. జలుబు లక్షణాలకు లోనైన అన్ని చోట్లా ఒకే మారుగా పనిచేసే ప్రత్యేకమైన మందే వాడండి.

### కోల్డరిన్ కేవలం జలుబు కోసమే

మిమ్మల్ని ఇబ్బంది పెట్టే అన్ని జలుబు లక్షణాలనుంచి ఉపశమనం కలిగిస్తుంది కోల్డరిన్. దీనిలోని ప్రత్యేకమైన ఔషధ పదార్థాలు జలుబు లక్షణాలుగల అన్నిచోట్లా కలిసికట్టుగా పనిచేస్తాయి. పైగా మీ శరీరంలో నిరోధక శక్తిని పెంచే విటమిన్ సి దీనిలో ఉంది. మీకు జలుబు చేస్తే, దానికి ప్రత్యేకమైన జలుబు మందే వేసుకోవడం ఉత్తమం.





# కోల్డరిన్

జలుబు కోసం ప్రత్యేకంగా తయారుచేయబడింది

CASBC-64-232 TL

నవ్వేసింది. కవితమాత్రం "నిజంగా నీకేం కావాలంటే అదికొనిపెడతా తాతయ్యా" అంది

"కనీసం అప్పుడైనా బఠాణీలు కొనుక్కు తినే ధైర్యమియ్యి భగవంతుడా" అనుకున్నాను మనసులో.

ఎంతదూరం తిరిగినా.... ఎన్నిచోట్లుచూసినా అపుడపుడు నాలోఈకోరిక తలెత్తటం.... దాన్ని తీర్చుకునేఅవకాశంలేకపోవటంతో నాప్రయాణమంతా అసంతృప్తిగానే జరిగిందనిచెప్పొచ్చు. తిరుగుప్రయాణంలో అమ్మాయిదగ్గరగూడ పోదామని ముందేనిర్ణయించుకోవటంతో జానకి దగ్గరకివెళ్ళాం. జానకికి ముచ్చటగా ముగ్గురు పిల్లలు. రఘు, శశి, సుధ.

మేంఅక్కడికివెళ్ళిన సమయంలో అక్కడ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ వడుస్తోంది. పిల్లలంతా తాతగారూ తీసికెళ్ళరా అంటూ గొడవచేయటంతో ఇంటిల్లపాదీ బయలుదేరాం. తెల్లటి పంచ, లాల్చీ.... సూట్లు వేసుకుని వేసుకుని విసుగెత్తిన నాకుహాయనిపించాయి. ఎగ్జిబిషన్ అంతా తిరుగుతూ పిల్లలుతిండిపదార్థాల దగ్గరకొచ్చేసరికి నాకళ్ళముందుగా వళ్ళాలలోపోసి ఎఱ్ఱగామెరిసే బఠాణీలమీద పడ్డాయి. నాకోసమే అన్నట్లు, నన్నుపిలుస్తున్నట్లు అనిపించిన వాటినుండి బలవంతాన దృష్టిమరల్చుకున్నాను. "ఏంకావాలో చెప్పండ్రా" అన్ననాకు

"తాతయ్యా! నాకు ఆ ఎఱ్ఱటిది కావాలి" రఘు గొంతు శ్రవణపేయంగా వినిపించింది. మిగిలినవాళ్ళంతా కావలసినవేవోచెప్పారు. అందరికీ అన్నీ కొనిచ్చాను. రఘూ ఎంతో ఇష్టంగా బఠాణీలు తింటుంటే, టకటకమని నవులుతూంటే వచ్చేశబ్దం నాకు వీనులవిందుగా వినిపించి, తన్మయత్వంచెందుతున్నాను. పోనీలే ఒక్కడన్నా నన్నుబోలిన వాడున్నాడని తృప్తిపడ్డాను.

"తాతయ్యా! నీవుకూడతిను తాతయ్యా! ఇంద...." తదేకంగాచూస్తున్న నన్ను రఘు కుదిపేసరికి ఈలోకంలోకొచ్చాను.

"అలాగే నాన్నా! ముందు నువ్వుతిను". మనసు తినమంటున్నా ప్రక్కనేవున్న అల్లుడు ఏమనుకుంటాడోనని మొహమాటపడ్డాను.

"ఊఁ.... హూఁ.... ముందు నువుతింటేనే నేను తింటాను" చేతికమరని పెద్దపొట్లంలో ఎలాగో కుస్తీపడుతూ ఒకచేతితో గుప్పెడు తీశాడు. మనసు ఆనందంతో గంతులువేస్తోంది. ఒక్కసారి చిన్నపిల్లాడినై గిరగిరాతిరగాలని పించింది. ఇవ్వాళ్ళనుండి మనసులో వద్దై పో



### ప్రకటనలు

నిత్యానందం, సదానందం మాట్లాడుకుంటున్నారు.

"ఈ ప్రకటనలకే చాలాధనం ఖర్చవుతోందోయ్...."

"నువు తయారుచేసిన వస్తువులు అన్ని పత్రికలకూ ప్రకటనలుగాని ఇస్తున్నావా?"

"కాదు; నా భార్యా రత్నం పత్రికలన్నీ కొంటుంది. ప్రకటనలు చదివి రోజూ కొనుక్కొచ్చి పడేస్తూ వుంటుంది...."


—ఎ. ఆర్. ప్రభావతి (విజయవాడ)


భారతదేశపు అతిచిన్న ప్రెషర్ కుక్కర్

365 రోజులవరకు విడిభాగాలను ఉచితంగా యిచ్చే ఏ నిబంధనలేని గ్యారంటీతో

బులెట్ ప్రెషర్ కుక్కర్

- 14 సైజులలో రెండు వేరువేరు మోడల్స్‌లో భారత దేశపు ఏకైక కుక్కర్
- భారతదేశపు అతిచిన్న 2 లీటర్ల ప్రెషర్ కుక్కర్
- రూ. 1/- మాత్రమే ధరగల లేటెస్ట్ సేఫ్టీ వాల్వ్ పరికరముగల భారతదేశపు ఏకైక కుక్కర్
- 365 రోజులవరకు విడిభాగాలను ఉచితంగా యిచ్చే ఏ నిబంధనలేని గ్యారంటీగల భారతదేశపు ఏకైక కుక్కర్




5 సం॥ల గ్యారంటీ

ఎలైట్ ఏజన్సీస్ 7, 8, 9, జగదీశ్ మార్కెట్, అబిడ్స్, హైదరాబాద్-1 ఫోన్ : 223148

కృష్ణ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలకు సేల్స్ సర్వీస్ సెంటర్ :
మెసర్స్: పోలార్ ఎంటర్‌ప్రైజెస్
ప్రకాశంరోడ్; గవర్నరుపేట, విజయవాడ

గుంటూరు, ఒంగోలు జిల్లాలకు సేల్స్‌సర్వీస్ సెంటర్:
శివ కమర్షియల్ కార్పొరేషన్
స్టేషన్ రోడ్, గుంటూరు. ఫోన్: 20856




**వయసు!**

"మీ వయసెంత?" అడిగారు జడ్జిగారు గంగమ్మని.

"ఇరవై అయిదు...."

"అనుభవం....రుజువు చెయ్యగలరా?"

"రెండేళ్ళ క్రితమే నా పుట్టినరోజు నమోదు చేసిన మునిసిపల్ ఆఫీసు తగలబడింది...." చెప్పింది గంగమ్మ.

—ఎ. ఆర్. ప్రభావతి (విజయవాడ)

తున్న కోరిక ఇవాళతీరబోతోందని ఆనందంగా చేయిచాచబోతుంటే

"రఘూ! నువుతినునాన్నా తాతగారికి నేను వేరేస్వీట్స్ తెచ్చాను" అల్లుడిగొంతు ముందుకి సాగినచేతికి సంకెళ్ళువేసింది. చేయిచాచి రఘూచేతిలోని బతాణీలు అందుకోవటానికి సిగ్గనిపించింది

"లేదు నాన్నా! చాలాబావున్నాయి. ముందు తాతయ్య తింటేగాని నేను తినను...." రఘూ మారాంచేస్తున్నాడు. నామనసు ఆనందంతో ఉరకలువేస్తోంది. వాడు ఇంకొంచెం మారాం చేస్తే బావుండునని మనసులోనే అందరు దేవుళ్ళకూ మొక్కుకున్నాను.

"పోనీండి....ఒగింజతీసుకోరాదూ వాడికోసమైనా" శారద బలవంతంచేయటం నా నెత్తిన పాలుపోసినట్లైంది. ఇంక వేరేఆలోచనలకి తావియ్యకుండా చేయిచాచాను. రఘూ గుప్పెటలో గుప్పెడుతీసి చేతిలోపోశాడు. ఒక్కసారి అరచేతిలో పగడాలుమెరిశాయి. తన్మయత్వంగ చూస్తున్నాను.

"హల్లో మిస్టర్ రావ్! హౌఆర్‌యూ?" భుజంమీద బలంగాపడిన చేతివిసురుకి అరచేతిలోని బతాణీలునలుమూలలకీ విరజిమ్మబడ్డాయి. తలప్రక్కకు తిప్పిచూస్తే, నా కొలీగ్ మాధవరావు. "హలో.... ఫైన్ ....మీరేమిటిలా....?"

మనసులోని విసుగంతా ప్రక్కకునెట్టి చేయి కలిపా.


"మా అమ్మాయికి పెళ్ళిసంబంధంగురించి వచ్చానోయ్. ఇదేదోబావుందని మా బావమరిది తీసుకువస్తే వచ్చాను. మీరు ఫ్యామిలీతో వచ్చినట్లున్నారు. మళ్ళీకలుస్తా" ఎవరోపిలుస్తూంటే హడావిడిగా వెళ్ళిపోయాడు.

నాకళ్ళు నేలమీదపడి, మాధవరావు కాలి కింద నలిగిన బతాణీలపై నిలిచాయి. *


పవిత్ర రుద్రాక్ష

[illegible]

Shree Jagdamba Bhawan
(A.M.) Sonepat-131 001.




నరముల బలహీనత, గుప్త రోగములకు ఉత్తమ చికిత్స!
పెండ్లి ముందు, పెండ్లి తర్వాత సంప్రదించండి!



(Govt. Regd.)
Dr. Z. H. ROY
Dr. K. Kesava Rao
(Govt. Regd)
ఆసియా క్లినిక్
ఆర్.టి.సి. క్రాస్‌రోడ్
సంధ్య టాకీస్ ఎదుట,
హైద్రాబాద్-500 020
(కృష్ణా టాకీస్ వద్ద, కడప-)



మీ ఆరోగ్యానికి అత్యవసరం



JOHNSON
వాటర్ ఫిల్టర్
సోనో విజన్,
ఏలూరు రోడ్డు, విజయవాడ-2.





నూతన యవ్వనం పొందండి. సంతానవంతులుకండి!
చర్మవ్యాధుల నుండి విముక్తులుకండి!

[illegible]

డా. డి. మార్కండేయులు ఆయుర్వేద[illegible]

[illegible]